ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

మంగళవారం 27 అక్టోబర్ 2026

అర్నబ్ తుపాను ఎంట్రీ..తెలంగాణకు వానల వార్నింగ్ !

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 27

: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో తెలంగాణలో వర్షాల హడావుడి మొదలయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వానలు పడొచ్చట. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు జిల్లాలకు అతి భారీ వర్షాల అలర్ట్ ఇచ్చింది. గురువారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనూ వానలు పడే అవకాశముంది. ఈ నెల 28న ఏపీ--యానాం తీరంలో అల్పపీడనం తీరం దాటే ఛాన్స్ ఉందని అంచనా. మేఘాలు మస్తుగా కమ్ముకుంటున్నయ్.. జనం అలర్ట్‌గా ఉండాలె..





2లో..

హైదరాబాద్‌లో దబేల్ దబేల్ శబ్దాలు..



2లో..

సర్ పై సుప్రీం బ్రేక్..నవంబర్ 17కు వాయిదా!



2లో..

ట్రంప్‌పై రేప్ ఆరోపణలు..డెమోక్రాట్ల రిపోర్ట్‌తో అమెరికాలో పొలిటికల్ హీట్!



3లో..

గిఫ్ట్ బాక్సుల నుంచి వైఫ్ అన్ బాక్సింగ్ దాకా.. క్యా భాయ్ ఇదేం పైత్యం!



గతుకుల రోడ్లకు... అతుకులు..!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 27: అంబర్‌పేట రోడ్ల మీద గుంతలు చూస్తే వాహనదారుల నడుములు గుల్ల.. ప్రయాణమంటేనే జనాలకు జర్దీగా టెన్షన్.. ఇన్నాళ్లూ గతుకుల రోడ్లతో గోస పడ్డ జనం కోసం జీహెచ్ఎంసీ రిపేర్లకు టెండర్లు పిలిచింది. గుంతలకు ప్యాచులు, దెబ్బతిన్న బీటీ రోడ్లకు రీకార్పెటింగ్ అంటూ ఫైళ్లల్లు కదలిక మొదలైంది. కానీ .. టెండర్ పిలిచినంత మాత్రాన రోడ్డు స్మూత్ అయిపోతయా..? పేపర్ల మీద ప్రాసెస్ ఫాస్ట్.. గ్రౌండ్ మీద వర్క్ మాత్రం పత్తా లేకుంటే జనాలకు మళ్లీ అదే గతుకుల గతి!

- టెండర్ అయింది..మరి తారు ఎప్పుడు పడతది?
- ఫైళ్లల్ల పైసల లెక్కలు..జనాలకేమో గుంతల తిప్పలు!
- అంబర్ పేట సర్కిల్లో రిపేర్లకు రంగం సిద్ధం..
- రూ.14.93 లక్షలతో గుంతలకు ప్యాచ్ వర్క్!
- జెట్ ప్యాచర్ వస్తదా..గుంతల పీడ పోతదా?
- గ్రౌండ్‌లో పనులు ఎప్పుడు షురూ అయితయి సార్లు?

రూ.14.93 లక్షలతో గుంతలకు ప్యాచ్ వర్క్!

జెట్ ప్యాచర్ వస్తదా..గుంతల పీడ పోతదా?

అంబర్‌పేట సర్కిల్--42 పరిధిలో రోడ్ల మరమ్మతుల కోసం అధికారులు టెండర్ ప్రక్రియ చేపట్టారు. గుంతల పూడ్చివేతకు జెట్ ప్యాచర్ యంత్రాల వినియోగంపై ప్రతిపాదన ఉండగా, దెబ్బతిన్న బీటీ రోడ్ల రీకార్పెటింగ్‌కు మరో టెండర్ ప్రక్రియ కొనసాగుతోంది.అంచనా వ్యయం సుమారు రూ.14.93 లక్షలతో రోడ్ల ప్యాచ్ వర్క్ తో పాటు బీటీ రోడ్ల రీకార్పెటింగ్ మరో టెండర్ ప్రక్రియ జరుగుతోంది. జెట్ ప్యాచర్ ప్రతిపాదన అమలైతే గుంతల మరమ్మతులకు యంత్రాల వినియోగం షురూ కానుంది.

రూ.14.93 లక్షలతో గుంతలకు ప్యాచ్ వర్క్!

జెట్ ప్యాచర్ వస్తదా..గుంతల పీడ పోతదా?

టెండర్ అయింది.. మరి తారు ఎప్పుడు పడతది?

అసలు పిక్చర్ ఇక్కడే ఉంది.. టెండర్ అంటే వర్క్ కంప్లీట్ అయినట్టు కాదు. కాంట్రాక్టర్ ఎవరు.. పనులు ఎప్పుడు స్టార్ట్ అయితయి.. ఎన్ని రోజుల్లో కంప్లీట్ చేస్తరు.. క్వాలిటీకి ఎవరు గ్యారంటీ ఈ ప్రశ్నలకు జవాబులు రావాల్సిందే.

జనాల డిమాండ్ ఏందంటే..?

గుంతలకు తాత్కాలిక అతుకులు కాదు.. క్వాలిటీ రిపేర్లు కావాలె..

టెండర్ల నుంచి పనుల దాకా టైమ్‌లైన్ బయటపెట్టాలె..వేసిన తారు మళ్లీ వానకే కొట్టుకుపోకుండా పర్యవేక్షణ ఉండాలె.. ఫైళ్లల్ల రోడ్లు స్మూత్.. గ్రౌండ్‌ల జనాలకు మాత్రం జంపింగ్ రైడ్.. టెండర్ల స్పీడు రోడ్ల మీద కనిపించేదెప్పుడో సార్లు..

హైదరాబాద్‌లో వాటర్ ఎమర్జెన్సీ..

ట్యాంకర్ బుకింగ్ ఫుల్, నల్లా నీళ్లకు వెయిటింగ్!

రిజర్వాయర్లలో రిజర్వ్ తగ్గింది.. డిసెంబర్ దాకా దాహం టెన్షన్నా ?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 27

: హైదరాబాద్‌లో నీళ్ల పంచాయితీ మామూలుగా లేదన్నా..పెరుగుతున్న జనాభా, వర్షాల కొరత, రిజర్వాయర్లలో తగ్గుతున్న నిల్వలతో వాటర్ కష్టాలు మొదలయ్యాయనే కథనాలు కలకలం రేపుతున్నాయి. రోజుకు 6 వేల నుంచి 8 వేల ట్యాంకర్ బుకింగ్స్ జరుగుతున్నట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో మూడు, నాలుగు రోజులకోసారి నల్లా నీళ్లు వస్తున్నాయట. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్, సింగూర్, నాగార్జునసాగర్ నిల్వలపై ఒత్తిడి పెరుగుతోందని నివేదికలు చెబుతు న్నాయి. డిసెంబర్ నాటికి పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారొచ్చన్న అంచనాలతో అధికారులు ప్రత్యామ్నాయ వనరులపై ఫోకస్ పెట్టారు. గోదావరి, కృష్ణా నీటి వినియోగం, అదనపు ట్యాంకర్లు, శుద్ధి చేసిన నీటి సరఫరా వంటి మార్గాలను పరిశీలిస్తున్నారు.నల్లా ఎప్పుడు వస్తదో తెల్వదు.. ట్యాంకర్ ఎప్పుడు దొరుకుతదో తెల్వదు.. నీటి పొదుపు ఒక్కటే కాదు, దీర్ఘకాలిక ప్లానింగ్ కూడా అవసరమే..



వానల కోసం వీహెచ్ యాగం..చెరువులు ఫుల్, రైతన్నల ముఖాల్లో గ్లో కావాలె!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 27



:అంబర్‌పేట మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రభుత్వ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ లీడర్ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో మూడు రోజుల వనదుర్గ మహా రుద్ర యాగం, వరుణ యాగం జరుగుతున్నయ్..రాష్ట్రంలో వానలు దంచికొట్టి, చెరువులు, కుంటలు, జలాశయాలు ఫుల్ కావాలని ప్రార్థనలు చేస్తున్నారు. వర్షాలు సకాలంలో పడక రైతులు, జనం ఇబ్బందులు పడుతున్నారని హన్మంతన్న ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు బాగా పండి రైతన్నలు హ్యాపీగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా మారాలని అమ్మవారిని, వరుణ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.వానలు కురవాలె.. నీటి కష్టాలు తీరాలె.. రైతన్నల బతుకులు కళకళలాడాలె!

ఎల్‌నినో ఎఫెక్ట్..

కరువుపై రేపే అఖిలపక్ష మీటింగ్ !

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 27

: తెలంగాణలో వానల లోటు, కరువు టెన్షన్‌పై సర్కార్ అలర్ట్ అయింది ..రేపు బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరగనుంది. తాగునీటి సరఫరా, నీటి వనరుల పరిరక్షణ, సాగుకు కరెంట్, ప్రత్యామ్నాయ పంటల ప్లానింగ్‌పై లీడర్ల సలహాలు తీసుకోనున్నారు. రైతులు, ప్రజలకు ఇబ్బందులు తగ్గించే మార్గాలపై చర్చించనున్నారు. కరువు నివారణకు అన్ని పార్టీల సహకారం కావాలని ప్రభుత్వం కోరనుంది.



పెట్టుబడుల పండుగలో క్లైమెట్ టాక్..

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కి రేవంత్ సర్కార్ ప్లాన్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 27




: హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' దుమ్మురేపేందుకు ఏర్పాట్లు సాగుతున్నయ్.. పెట్టుబడులతో పాటు క్లైమెట్ చేంజ్, ఎల్‌నినో, నీటి కొరత, వ్యవసాయ సంక్షోభంపై స్పెషల్ సెమినార్ పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిండు. దేశవిదేశాల పారిశ్రామికవేత్తలు, వాతావరణ నిపుణులు ఇందులో పాల్గొనే అవకాశం ఉంది. గ్రీన్ ఎనర్జీ, ఇకో ఫ్రెండ్లీ, ఏఐ, ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ టెక్నాలజీకి కూడా ఫుల్ ఫోకస్ ఉండనుంది. 'రక్షా ఎక్స్‌పో--2026'తో పాటు భారీ పెట్టుబడి ఒప్పందాలపైనా దృష్టి పెట్టనున్నారు. ఇన్వెస్ట్‌మెంట్లే కాదు.. వాతావరణ మార్పులకూ సొల్యూషన్ వెతికే గ్లోబల్ మీటింగ్!

గ్రాడ్యుయేట్స్ ఓటు నమోదుకు బీఆర్ఎస్ బూస్ట్..

గల్లీగల్లీకి కాలేరు టీమ్!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 27:


అంబర్‌పేట డివిజన్ ఆకాష్‌నగర్, ఒవైసీనగర్‌లో పట్టభద్రుల ఓటరు రిజిస్ట్రేషన్ జోరుగా సాగుతోంది.. బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లిన బీఆర్ఎస్ టీమ్.. అర్హులైన గ్రాడ్యుయేట్స్‌కు ఫారాలు అందించింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై, ఓటు నమోదు చేసుకోవాలని అప్పీల్ చేశారు. బీఆర్ఎస్ లీడర్లు పాల్గొన్నారు..



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

జనరల్ న్యూస్ మంగళవారం 27 అక్టోబర్ 2026



సెన్సెక్స్ స్లో.. స్మాల్‌క్యాప్ షో!

మార్కెట్‌లో మిక్స్‌డ్ మసాలా !

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్27

:దేశీ స్టాక్ మార్కెట్ ఇయ్యాల మంగళవారం నామమాత్రపు నష్టాలతో క్లోజ్ అయింది .. సెన్సెక్స్ 8.08 పాయింట్లు తగ్గి 73,598.87 దగ్గర, నిఫ్టీ 3.45 పాయింట్లు జారి 22,749.75 వద్ద సెటిలైంది. కానీ మిడ్‌క్యాప్, స్మాల్ కాప్ షేర్లలో మాత్రం కొనుగోళ్ల జోరు.. స్మాల్‌క్యాప్ 2.70 శాతం, మిడ్‌క్యాప్ 1 శాతం ఎగిసినయ్. ఫార్మా, రియాల్టీ , మీడియా షేర్లకు ఫుల్ డిమాండ్.. ప్రైవేటు బ్యాంకు, ఫైనాన్షియల్ అమ్మకాల టెన్షన్. నిఫ్టీకి 22,600 సపోర్ట్.. 22,800 రెసిస్టెన్స్ అంటున్నరు మార్కెట్ నిపుణులు. క్రూడాయిల్, కంపెనీల రిజల్ట్స్, గ్లోబల్ పరిణామాలే నెక్ట్ మూవ్ డిసైడ్ చేస్తయ్!



కాంగ్రెస్‌కు 100 సీట్లు పక్కా ..మహేశ్ గౌడ్.. బీఆర్ఎస్ భ్రమల్లో, బీజేపీ డౌట్లో!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్27:

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇంకా భ్రమల్లోనే ఉన్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 100 సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఫ్రీ కరెంట్, ఉద్యోగాల లబ్ధిదారులు తమకే ఓటేస్తారని అన్నారు. కేసీఆర్ అప్పులపై విమర్శలు గుప్పిస్తూ, ఎల్‌నినోపై హరీశ్ వ్యాఖ్యలనూ తప్పుబట్టారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాదని, ఎంపీ, ఎమ్మెల్యే సీట్లూ గెలవడం కష్టమని జోస్యం చెప్పారు. నవంబర్ తర్వాత ఎన్నికలే తమ టార్గెట్ అని ప్రకటించారు.



ఫ్రీ బస్సెక్కి బీవీ మిస్సింగ్.. పథకాన్నే బంద్ చేయాలంటూ ఎమ్మెల్యేకు వినతి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్27

:తెలంగాణలో మహాలక్ష్మి ఫ్రీ బస్సు పథకంపై ఓ భర్త వినతి సోషల్ మీడియాలో వైరల్ అయింది.. కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలం రేగులపల్లిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బండి కనకయ్య తన గోడు వెళ్లబోసుకున్నాడు. భార్యతో గొడవ తర్వాత ఆమె ఫ్రీ బస్సెక్కి వెళ్లిపోయిందని, రెండు మూడు రోజులుగా ఆచూకీ లేదని చెప్పాడు. వెతకడానికి రూ.2--3 వేలు ఖర్చయ్యాయని, పథకమే రద్దు చేయాలని కోరాడట. ఎమ్మెల్యే మాత్రం పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బీవీ జాడ దొరకకపోతే బస్సు పథకమే బంద్ చేయాలంటున్నడు



హైదరాబాద్‌లో దెబ్బేల్ దెబ్బేల్ శబ్దాలు..

భూకంపమా? బాంబుల మోతనా? జనాల గుండెల్లో దడ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్27

:హైదరాబాద్‌లో ఇయ్యాల ఉదయం 9.15 గంటలకు ఒక్కసారిగా భారీ శబ్దాలు దడ పుట్టించాయ్.. రాజేంద్రనగర్, అత్తాపూర్, ఉప్పర్‌పల్లి, లంగర్‌హౌస్ తదితర ప్రాంతాల్లో పేలుళ్లను తలపించే సౌండ్స్‌తో ఇళ్ల కిటికీలు దడదడలాడినయ్. భూమి కంపించిందన్న భయంతో జనం పిల్లాపాపలతో రోడ్ల మీదికి పరుగులు తీశారు. పోలీసులు స్పాట్‌కు చేరుకుని కారణాలపై ఆరా తీస్తున్నారు. బాంబ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌ల పరిశీలనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. అసలేం జరిగింది ? భయపెట్టిన ఆ శబ్దాల వెనుక మిస్టరీ ఏంది? అధికారిక క్లారిటీ వచ్చే వరకు ఊహాగానాలకు దూరంగా ఉండాలె!



ఈసీ అఫిడవిట్‌తో కాంగ్రెస్ గాలి ఫట్! బహిరంగ క్షమాపణ చెప్పాలి: రాంచందర్ రావు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్27

:ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు ఇచ్చిన కౌంటర్ అఫిడవిట్‌పై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు రియాక్ట్ అయ్యారు ..ఈ అఫిడవిట్‌తో కాంగ్రెస్ ఆరోపణలు బట్టబయలయ్యాయని ఆయన అన్నారు. ఈసీలో విభేదాలున్నాయంటూ ప్రజలను మభ్యపెట్టారని ఆరోపిస్తూ, కాంగ్రెస్ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా, ఫాం-6 ప్రక్రియ చట్టబద్ధంగానే సాగుతోందని ఈసీ స్పష్టం చేసిందని పేర్కొన్నారు. అఫిడవిట్ వచ్చింది.. పొలిటికల్ కౌంటర్లు షురూ! అసలు నిజానిజాలపై తుది క్లారిటీ కోర్టు విచారణ, అధికారిక రికార్డులే ఇవ్వాలి !

డంపింగ్ యార్డ్‌పై ఈటల సై ..

కాలుష్యానికి విముక్తి దాకా పాదయాత్ర ఆగదంటూ హుంకారం!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్27



:జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ కాలుష్యంపై ఎంపీ ఈటల రాజేందర్ మహా పాదయాత్రకు తెరలేచింది.. ఎదులాబాద్ రంగనాయక స్వామి ఆలయంలో పూజల అనంతరం లక్ష్మీనారాయణ చెరువు దగ్గర పసుపు కుంకుమతో యాత్ర ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ తరలింపుపై సీఎం రేవంత్ స్పందించడం లేదని ఈటల విమర్శించారు. మూసీ ప్రక్షాళనతో పాటు కాలుష్య రసాయన జలాల నుంచి జనాలకు విముక్తి కలిగేదాకా పోరాటం చేస్తానన్నారు. చెరువుపై ఆధారపడ్డ మత్స్యకారులు ఉపాధి పోయిందని, ఆరోగ్య సమస్యలు పెరిగాయని గోడు వెళ్లబోసుకున్నారు. పాదయాత్రకు పూర్తి మద్దతు ప్రకటించారు. కాలుష్యానికి చెక్ పడతదా? జనాల గోసకు పరిష్కారం దొరుకుతదా? ఇప్పుడు అందరి చూపు ప్రభుత్వ స్పందనపైనే..



వేప్స్ దందాపై ఈగల్ ఫోర్స్ పంజా..

వాట్సాప్ ఆర్డర్లు, రాపిడో డెలివరీలు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్27

:హైదరాబాద్‌లో నిషేధిత ఈ-సిగరెట్ల దందా గుట్టురట్టయింది ..సైనిక్‌పురిలోని 'ది స్మోక్ షాప్'పై ఈగల్ ఫోర్స్, కుషాయిగూడ పోలీసుల జాయింట్ రైడ్‌లో 39 వేప్స్ సీజ్ చేసి, ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వాట్సాప్‌లో ఆర్డర్లు, ఫోన్ పేలో పేమెంట్లు, ర్యాపిడోలో డెలివరీలు.. ఇదీ దందా స్టైల్! బెంగళూరుకు చెందిన వ్యక్తి పాత్రపై అనుమానాలతో దర్యాప్తు సాగుతోంది. రూ.10 కోట్లకు పైగా లావాదేవీలున్నాయన్న సమాచారంపైనా అధికారులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్‌లో సుమారు 45 మంది కొనుగోలుదారుల వివరాలు గుర్తించినట్లు సమాచారం.

రాహుల్ 'శివ తాండవం'.. సర్ పై పొలిటికల్ హీట్ ఫుల్!

'సత్యం శివం సుందరం' పోస్ట్‌తో కొత్త చర్చ..ఈసీపై పోరు ఆగదంటున్న కాంగ్రెస్ అగ్రనేత!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్27:



సర్ లొల్లి నడుస్తుండగానే రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో శివుడి బొమ్మతో ఎంట్రీ ఇచ్చారు.. మూడు అడ్డ విభూది గీతలు, ఎర్రటి నిలువు రేఖ ఉన్న చిత్రంతో పాటు 'సత్యం శివం సుందరం' అని పోస్ట్ పెట్టడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. మరోవైపు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై నిరసనలను 'శివ తాండవం'తో పోల్చిన రాహుల్.. ఈ ఉద్యమానికి పక్కా ప్లాన్ అవసరం లేదని, ప్రతిఘటన కొనసాగుతుందని వ్యాఖ్యానించారు. సర్ పై సుప్రీంకోర్టులో న్యాయపోరు సాగుతున్న వేళ ఈ పోస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది. విభూది గీతల వెనుక రాజకీయ సందేశమేంటో..ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అయ్యింది..

ట్రంప్‌పై రేప్ ఆరోపణలు..డెమోక్రాట్ల రిపోర్ట్‌తో అమెరికాలో పొలిటికల్ హీట్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్27:



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై పాత ఆరోపణలు మళ్లీ తెరపైకొచ్చాయి.. మాజీ మిస్ స్విట్జర్లాండ్ బియాట్రిస్ క్యూల్ 1993లో తనపై అత్యాచారం జరిగిందని ఆరోపించినట్లు డెమోక్రాట్లు విడుదల చేసిన 53 పేజీల నివేదిక పేర్కొంది. దివంగత లైంగిక నేరస్తుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్ సంబంధాల అంశాన్నీ నివేదిక ప్రస్తావించింది. ఈ ఆరోపణలను వైట్‌హౌస్ ఖండిస్తూ, ట్రంప్ ప్రతిష్ఠను దెబ్బతీసే రాజకీయ ప్రయత్నమని విమర్శించింది. మరోవైపు, ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డెమోక్రాట్లు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు ఒకవైపు.. ఖండనలు మరోవైపు.. నిజానిజాలు తేల్చాల్సింది దర్యాప్తే..



కివీస్‌కు కరెంట్ షాక్.. అభిషేక్ శర్మ సిక్సర్ల ధడాక్!

198 టార్గెట్.. 13.2 ఓవర్లలోనే ఫినిష్..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్27:

టీమిండియా దుమ్మురేపింది.. న్యూజిలాండ్‌తో మూడో టీ20లో భారత్ 4 వికెట్లు కోల్పోయి అదిరిపోయే విక్టరీ కొట్టింది. అభిషేక్ శర్మ (113) సెంచరీతో కివీస్ బౌలర్లకు చుక్కలు చూపించగా, వైభవ్ సూర్యవంశీ (45) మెరుపు ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. చివర్లో సంజూ శాంసన్ కూడా జోష్ చూపించడంతో టార్గెట్ టంచన్‌గా కంప్లీట్ అయింది. అంతకుముందు డారిల్ మిచెల్ (89) దూకుడుతో న్యూజిలాండ్ 198 పరుగులు చేసింది. కానీ భారత బ్యాటర్ల జోరు ముందు కివీస్ బౌలింగ్ బేజారైంది. స్కోరు ఎంత పెద్దదైనా.. టీమిండియా బ్యాటింగ్ ముందు చిన్నదే..

ఎన్నికల వేళ బదిలీల బెల్టు బిగింపు.. అధికారులకు ఈసీ డెడ్‌లైన్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్27:



ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఈసీ ఫుల్ ఫోకస్ పెట్టింది .. గోవా, మణిపూర్, పంజాబ్, యూపీ, ఉత్తరాఖండ్‌లో ఒకే జిల్లాలో మూడేళ్లు, అంతకంటే ఎక్కువ కాలం పనిచేసిన అధికారులను బదిలీ చేయాలని ఆదేశించింది. జిల్లా స్థాయి అధికారులు, పోలీసులతో పాటు ఎన్నికల విధుల్లో ఉండే రవాణా, ఎక్సైజ్ అధికారులకూ ఈ రూల్ వర్తిస్తది. ఎన్నికల్లో నిష్పాక్షికత, పారదర్శకతే టార్గెట్‌గా పెట్టుకున్న కమిషన్.. నవంబర్ 30లోగా బదిలీలు పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సీఎస్‌లకు డెడ్‌లైన్ విధించింది. ఎన్నికల డ్యూటీలో పాత పరిచయాల ప్రభావం పడకుండా ముందస్తు చర్యలన్నమాట!

సర్ పై సుప్రీం బ్రేక్..నవంబర్ 17కు వాయిదా!

ఈసీ కౌంటర్‌కు రీజాయిండర్..పిటిషనర్‌కు 10 రోజుల టైమ్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్27:



సర్ ఓటర్ల జాబితా సవరణలపై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది.. ఈసీ కౌంటర్ అఫిడవిట్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్ రాకేష్ కుమార్ సింగ్‌కు కోర్టు 10 రోజుల గడువిచ్చింది. తదుపరి విచారణ నవంబర్ 17న జరిగే అవకాశం ఉంది. సీఈసీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలను ఈసీ ఖండించింది. సర్ ఉత్తర్వులు ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది. ఫారం-6లో మార్పులు చేయలేదని, మ్యాపింగ్ కాని ఓటర్ల ఇళ్లకు బీఎల్వోలే వెళ్లి పత్రాలు సేకరిస్తారని తెలిపింది. ఓటర్ల పేర్ల తొలగింపు, చేర్పులకు నిబంధనలు ఉన్నాయని వివరించింది. ఇప్పుడు పిటిషనర్ రీజాయిండర్‌లో ఏం చెప్తారన్నదే కీలకం..


ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి న్యూస్
NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

హౌస్‌ల ఎ రచ్చ.. బయటకొచ్చి రీల్స్‌ల రచ్చ!



షాలిని స్టైల్‌కు నెటిజన్ల పంచ్‌లు!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 27: బిగ్‌బాస్ తెలుగు-10లో ఏడో వారమే డబుల్ ధమాకా.. దక్షి, షాలిని ఇద్దరూ హౌస్‌కు గుడ్‌బై చెప్పేశారు.. ఓటింగ్‌తో దక్షి అవుట్ కాగా, హౌస్‌మేట్స్ ఓట్లతో షాలిని ప్యాకప్ అయింది. హౌస్‌లో రోహిత్ లవ్ ట్రాక్, గొడవలతో నెగిటివిటీ మూటగట్టుకుందని టాక్. గతంలో సీక్రెట్ రూమ్ నుంచి రీఎంట్రీ ఇచ్చినా గేమ్ మారలేదనే విమర్శలున్నాయి. బయటకొచ్చిన వెంటనే ఇన్‌స్టా రీల్స్‌తో మళ్లీ యాక్టివ్ అయింది. దీంతో నెటిజన్ల సెటైర్లు షురూ.. "హౌస్‌లో రచ్చ.. బయట రీల్స్ భలే!" అంటూ కామెంట్లు.. "మరి రోహిత్ పరిస్థితేంది అంటూ మరో పంచ్.. వారానికి రూ.75 వేల చొప్పున ఏడు వారాలకు రూ.5.25 లక్షల పారితోషికమనే ప్రచారం కూడా నడుస్తోంది.



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 27: బ్యూటీ మహిరా శర్మ లేటెస్ట్ లుక్‌తో ఇరగదీసింది..క్లాసిక్ వైట్ షర్ట్‌కు ఫ్రంట్‌లో క్రాప్ టాప్‌లా ముడి వేసి, లైట్ బ్లూ లూజ్ డెనిమ్ జీన్స్‌తో జతకట్టింది. సింపుల్ స్టైల్‌లోనే స్టన్నింగ్ లుక్‌తో ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ..

వైట్ షర్ట్‌కు ముడి..డెనిమ్‌తో దుమ్మురేపిన మహిరా శర్మ!

షెహనాజ్ గిల్ గ్లామర్ జోరు..

బీడ్స్ స్కర్ట్‌తో అదుర్స్ గురూ!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 27:

బాలీవుడ్ బ్యూటీ షెహనాజ్ గిల్ తన లేటెస్ట్ ఇన్‌స్టా తో ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్కిచ్చింది. సన్నని స్ట్రాప్స్, స్మాల్ కటౌట్స్‌తో వైట్ పెప్లమ్ టాప్.. దానికి బీడ్స్ వర్క్ స్కర్ట్ జోడించి స్టైలిష్ లుక్‌లో మెరిసింది. సింపుల్ డ్రెస్‌లోనే క్లాస్, గ్లామర్ రెండూ చూపించి నెట్టింట వహ్వా అనిపించుకుంటోంది ఈ బ్యూటీ!





మెటాలిక్ డ్రెస్‌లో రిద్ధి మెరుపుల షో.. నైట్ లుక్‌లో అదుర్స్ జో!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 27:

బ్యూటీ రిద్ధి కుమార్ తన లేటెస్ట్ ఇన్‌స్టా తో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. డీప్ వి-నెక్, హాల్టర్ స్టైల్‌లో మెరిసే బ్రాంజ్ డ్రెస్‌తో గ్లామర్ డోస్ పెంచేసింది. నైట్‌టైమ్ లుక్‌లో మెటాలిక్ షైన్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచి ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది..



ట్విస్ట్ చెప్తే కోటి క్యాష్..!

'కిల్లర్' డైరెక్టర్ ఓపెన్ ఛాలెంజ్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 27: టాలీవుడ్‌లో 'కిల్లర్' మూవీతో కిర్రాక్ ఛాలెంజ్ షురూ.. జ్యోతి పూర్వజ్ లీడ్ రోల్.. డైరెక్టర్ పూర్వాజ్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సై-ఫై థ్రిల్లర్ అక్టోబర్ 30న థియేటర్లలోకి రానుంది. సెకండాఫ్ ట్విస్ట్ ముందే కనిపెట్టి కరెక్ట్‌గా చెప్పినోళ్లకు ఏకంగా రూ.కోటి క్యాష్ ప్రైజ్ ఇస్తానని దర్శకుడు ప్రకటించారు. అక్టోబర్ 29 రాత్రి 10 గంటలకు ప్రీమియర్స్.. 11 గంటలకు ట్విస్ట్ ఆన్సర్ వాట్సాప్ చేయాలట! లాయర్ల సమక్షంలో అధికారిక ఛాలెంజ్ ప్రకటిస్తామని ఆయన చెబుతున్నారు. రూ.5 కోట్ల బడ్జెట్ మూవీకి కోటి రివార్డు.. పబ్లిసిటీనా, పజిలా? ట్విస్ట్ ఏందో కనిపెట్టుడు అంత ఈజీ కాదంటున్నాడు డైరెక్టర్!



గిఫ్ట్ బాక్సుల నుంచి వైఫ్ అన్ బాక్సింగ్ దాకా..

క్యా భాయ్ ఇదేం పైత్యం!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 27:

సోషల్ మీడియా పిచ్చి పీక్స్‌కు పోయింది.. గాడ్జెట్స్, గిఫ్ట్ అన్‌బాక్సింగ్ చూసినం.. ఇప్పుడు ఏకంగా 'వైఫ్ అన్‌బాక్సింగ్' షురూ అయింది.. పెళ్లి ఫంక్షన్‌లో పెద్ద బాక్సులో బేగంను కూర్చోబెట్టి, మియాన్ రిబ్బన్ లాగంగానే సర్‌ప్రైజ్ ఎంట్రీ ఇచ్చారు. వీడియో వైరల్ కావడంతో నెటిజన్ల కామెంట్లకు ఫుల్ డిమాక్ ఖరాబ్. "వహ్ మియాన్.. భలే ఐడియా!" అంటుంటే.. "అరే భాయ్, బీవీనా గిఫ్ట్ పార్శిలా?" అంటూ సెటైర్లు పేలుతున్నయ్. రొమాన్స్ ఓకే గానీ, ట్రెండ్ కోసం మనుషుల్ని కూడా పార్శిల్ చేయాల్నా మామా? సోషల్ మీడియా స్టంట్లకు సలామ్ కొట్టాల్సిందే మరి!

కంచన్‌బాగ్‌లో కిరాతకం..బీవీనే బంధించి గ్యాంగ్ గలీజ్ గిరి!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 27:



హైదరాబాద్ పాతబస్తీలో అమానుషం .. భార్యకు అండగా ఉండాల్సిన భర్తే కసాయిగా మారి, తన ముగ్గురు దోస్తులతో కలిసి 18 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలు కలకలం రేపుతున్నయ్. కంచన్‌బాగ్ పరిధిలో బాధితురాలిని ఇంట్లో బంధించి చిత్రహింసలకు గురిచేసినట్లు సమాచారం. రెంట్ కోసం వచ్చిన ఇంటి యజమాని తాళం పగలగొట్టడంతో బాధితురాలు బయటపడింది. ఆమె ఫిర్యాదుతో భర్త ఫయాజ్, అతడి స్నేహితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని సమాచారం. బంధమే భక్షకమైతే ఇంకెవరిని నమ్మాలె మామా? ఇలాంటి దారుణాలకు కఠిన చర్యలే కావాలె!

చెన్నై ఆటోతో 4,218 కి.మీ. జర్నీ..టిమ్మిని లండన్‌కు ఎత్తుకెళ్లిన ఫారిన్ జోడీ!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 27:



ఇదేం ఇష్క్ భాయ్.. ఆటో మీద ఇంత మోజా.. బ్రిటన్ దంపతులు హెలెన్, మిక్ చెన్నైలో ఎర్రటి బజాజ్ ఆటో కొని 'టిమ్మి ది టిన్ క్యాన్' అని నామకరణం చేశారు. అదే ఆటోతో 75 రోజుల్లో 4,218 కి.మీ. ఇండియా టూర్ కొట్టేశారు. తాజ్‌మహల్ నుంచి గోవా బీచ్‌ల దాకా దునియా చుట్టినట్టు తిరిగారు. దేశం విడిచి పోతూ ఆటోను వదలలేక, ఏకంగా షిప్‌లో బ్రిటన్‌కు పంపించేశారు. ఆరు నెలల తర్వాత లండన్ గేట్‌వే పోర్టుకు చేరడంతో వీడియో వైరల్ అయింది. మనకు ఆటో అంటే సవారీ.. వాళ్లకు మాత్రం ఇష్క్ కీ నిశానీ! ఇక యూకే వీధుల్లో టిమ్మి దౌడు షురూ!

ఆర్ఎఫ్ సీ లో డ్రాగన్ దూకుడు.. డిసెంబర్ ఎండ్‌కు షూటింగ్ ప్యాకప్ !

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 27

: మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు కిర్రాక్ అప్‌డేట్.. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న 'డ్రాగన్' షూటింగ్ హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జోరుగా సాగుతోందని టాక్. తారక్ కీలక సీన్లతో పాటు భారీ యాక్షన్ ఎపిసోడ్స్ చిత్రీకరిస్తున్నారట. డిసెంబర్ ఎండ్‌కు షూటింగ్ కంప్లీట్ చేయాలని మేకర్స్ టార్గెట్ పెట్టుకున్నట్లు సమాచారం. 1960ల బ్యాక్‌డ్రాప్‌లో ట్రేడింగ్ కంపెనీల పవర్ ఫైట్ కథాంశమని ప్రచారం. రుక్మిణి వసంత్ హీరోయిన్ కాగా, అనిల్ కపూర్ సహా పలువురు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తారక్ చేతి గాయం తర్వాత రిలీజ్ డేట్‌పై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఫ్యాన్స్ మాత్రం డ్రాగన్ కోసం ఈగర్‌గా వెయిటింగ్!



ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396